# అన్ని మంత్రములు

అన్ని మంత్రములు ఇందె ఆవహించెను -వెన్నతో నాకు గలిగె వేంకటేశు మంత్రము

నారదుడు జపియించె నారాయణ మంత్రము -చేరె ప్రహ్లాదుడు నారసింహ మంత్రము
కోరి విభీషణుడు చేకొనె రామ మంత్రము -వేరెనాకు గలిగె వేంకటేశు మంత్రము

రంగగు వాసుదేవ మంత్రము ధృవుండు జపించె -అంగవించె కృష్ణ మంత్రము అర్జునుడు జపించె
ముంగిట విష్ణు మంత్రము మొగిశుకుడు పఠించె -వింగడమై నాకు నబ్బె వేంకటేశు మంత్రము

ఇన్ని మంత్రముల కెల్ల ఇందిరనాథుడె గుఱి -పన్నిన దిదియే పరబ్రహ్మ మంత్రము
నన్ను గావగలిగెబో నాకు గురుడియ్యగాను -వెన్నెల వంటిది శ్రీవేంకటేశు మంత్రము

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla